క్లుప్తంగా

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందిస్తున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

బూర్గంపాడు: అనారోగ్యంతో ఆస్పత్రులలో చేరి వైద్యసేవలు పొందిన 32మందికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను సోమవారం పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు పంపిణీ చేశారు. మోరంపల్లిబంజరలో జరిగిన కార్యక్రమంలో ఆయన లబ్ధిదారులకు రూ.14 లక్షల చెక్కులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనారోగ్యంతో ఆస్పత్రులలో చేరి వైద్యం కోసం డబ్బులు ఖర్చు చేసుకున్న పేదవారికి సీఎంఆర్ఎఫ్‌తో ఆర్థికభారం తగ్గిస్తున్నామన్నారు. సీఎంఆర్ఎఫ్ నుంచి లబ్ధిపొందాలంటే ఆస్పత్రి డిశార్జ్ సమ్మరీతో తన క్యాంపు కార్యాలయంలో అందించి అన్‌లైన్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ పోతరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కైపు లక్ష్మీనారాయణరెడ్డి, చల్లా వెంకటనారాయణ, బత్తుల రామకొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గౌడ సంఘం అధ్యక్షుడిగా సోమేశ్వర్



నియామక ఉత్తర్వులు అందుకుంటూ..

మణుగూరుటౌన్: 'జై గౌడ సేన'ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా మణుగూరుకు చెందిన బుర్రా సోమేశ్వర్ గౌడ్‌ను నియమిస్తూ జాతీయ అధ్యక్షుడు మొర్ల ఏడుకొండలు గౌడ్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు నియామకపత్రం హైదరాబాద్‌లో అందజేశారు. ఈ సందర్భంగా నియమితులైన బుర్రా సోమేశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లా ఏజెన్సీ గౌడ సమస్యలపై పోరాడుతామని తెలిపారు. జీఓ ప్రకారం ఏజెన్సీ ఏరియాలో ఉన్న గౌడలందరికీ చట్టబద్ధంగా సొసైటీలు అమలు చేయడంతో పాటు మైదాన ప్రాంతాల్లో నివసించే గౌడ సోదరులందరికీ ఎస్టీ సర్టిఫికేట్లు ఇచ్చేవరకు పోరాడుతామని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా ఎంపిక చేసినందుకు తోటి జిల్లా అధ్యక్షులకు, జాతీయ అధ్యక్షులు మొర్ల ఏడుకొండలకు ధన్యవాదాలు తెలిపారు.

టీటీడీలో హరినామ సంకీర్తన



కీర్తనలు ఆలపిస్తున్న మహిళలు

దుమ్ముగూడెం: మండలంలోని రేగుబల్లి కాలనీకి చెందిన పాండవ కృష్ణ భజన మండలి వారిచే తిరుపతి శ్రీవారి సన్నిధిలో హరి నామ సంకీర్తన నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు జెట్టి వెంకటరాజు ఆధ్వర్యంలో మహిళలు రాణి విజయకుమారి, వనజ, రవణ, కాసులమ్మ, జయమ్మ, తదితరులు పాల్గొని హరినామ సంకీర్తన భజనలను ఆలపించారు. ఈ భజన మండలి ప్రతి సంవత్సరం శ్రీవారి సన్నిధిలో భజనలు చేస్తున్నారు. స్వామి వారి సన్నిధిలో భజనలు చేయడం చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు.

ఆలయ కమిటీ ఎన్నిక

అశ్వాపురం: మండల కేంద్రంలో చవిటిగూడెం గ్రామంలోని శ్రీ అభయాంజనేయస్వామి ఆలయ నూతన కమిటీని సోమవారం ఆలయం ప్రాంగణంలో గ్రామపెద్దలు, ప్రజల సమక్షంలో ఎన్నుకున్నారు. ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా తాడబొయిన వెంకటేశ్వర్లు, నూకల లింగయ్య, ఉపాధ్యక్షుడిగా బూతం వెంకటేశ్వర్లు, ప్రచార కార్యదర్శులుగా వలబోజు మురళికృష్ణ, కొర్లకుంట శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులుగా నక్కనబొయిన పాపారావు, గాదె కేశవరెడ్డిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన ఆలయ కమిటీ సభ్యుడు మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

పూర్వ విద్యార్థుల వితరణ

అశ్వాపురం: మండల పరిధిలోని చింతిర్యాల క్రాస్ రోడ్డుకు చెందిన కొవ్వూరు రాంబాబు ఇటీవల మృతి చెందాడు. ఇతను జిల్లా పరిషత్ హైస్కూల్‌లో స్వీపర్‌గా పనిచేసేవాడు. నిరుపేద కుటుంబం కావడంతో దశ దినకర్మలకు 1985–86లో అశ్వాపురం హైస్కూల్ పూర్వ విద్యార్థులు నంబూరి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కొందరు మిత్రులు రూ.11వేలు సేకరించి రాంబాబు కుటుంబ సభ్యులకు సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్లగట్ల సత్యప్రకాష్, నంబూరి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు



ములకలపల్లి: శ్రీకృష్ణుడి వేషధారణలో చిన్నారి

నియోజకవర్గాల్లోని అన్ని ప్రాంతాల్లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరగగా భక్తులు పాల్గొన్నారు. తల్లిదండ్రులు తమ చిన్నారులను చిన్ని కృష్ణుడు, గోపికల వేషధారణలో అందంగా ముస్తాబు చేసి అలంకరించారు. కొన్ని పాఠశాలల్లో ఈ వేషధారణల్లో చిన్నారులు సందడి చేశారు. పలుచోట్ల శోభాయాత్రలు కొనసాగగా.. సాయంత్రం ఉట్టిని కొట్టే కార్యక్రమాలను నిర్వహించారు. యువతి, యువకులు ఉషారుగా పాల్గొన్నారు. కృష్ణాష్టమితో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది.

– సాక్షి నెట్‌వర్క్



చంద్రుగొండ: వేణుగోపాలస్వామి ఆలయంలో పూజల్లో భక్తులు..



చంద్రుగొండ: బాలకృష్ణుడి రూపంలో చిన్నారి



అశ్వారావుపేట: నారాయణపురంలో ఉట్టికొడుతున్న బాలలు



అన్నపురెడ్డిపల్లి: జానకీపురం శ్రీరామాలయంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ



చర్ల: ఉట్టికొట్టే కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్న యువకులు



గుండాల: గోపికల నడుమ కృష్ణుడి వేషధారణలో..



దుమ్ముగూడెం: శ్రీకృష్ణుడు, గోపికలుగా ఉన్న చిన్నారులు



అన్నపురెడ్డిపల్లి: ఆలయంలో గోపూజ చేస్తున్న గ్రామస్తులు



భద్రాచలంటౌన్: ఉట్టి కొట్టే వేడుకలో పాల్గొన్న ఆర్డీఓ దామోదరరావు



గుండాల: కృష్ణుడి వేషధారణలో విద్యార్థులు



మణుగూరుటౌన్: శ్రీశ్రీనగర్ వద్ద ఉట్టి కొట్టే కార్యక్రమం..



బూర్గంపాడు: సారపాకలోని బ్రిలియంట్ స్కూల్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు



అశ్వారావుపేట: గౌతమి స్కూల్‌లో బాల గోపికలు, కృష్ణులు..



గుండాల: వేషధారణలో చిన్నారులు



భద్రాచలంటౌన్: ఉట్టి కొడుతున్న యువకులు



అశ్వారావుపేట: కృష్ణుడి వేషధారణలో బాలుడు అభి



దుమ్ముగూడెం: సీతారాంపురం గ్రామంలో ఉట్టి కొట్టేందుకు సిద్ధం చేస్తున్న గ్రామస్తులు

సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం



మణుగూరురూరల్: వైద్యపరీక్షలు చేస్తున్న వైద్యాధికారి శివకుమార్



అన్నపురెడ్డిపల్లి: ప్రజలకు వైద్యపరీక్షలు చేస్తున్న డాక్టర్ ప్రియాంక

మణుగూరురూరల్: సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శివకుమార్ సూచించారు. మండలంలోని అశోక్‌నగర్ ప్రాంతంలో సోమవారం పిహెచ్‌సి ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. వైద్యశిబిరంలో వైద్యాధికారి శివకుమార్ వివిధ రుగ్మతలతో బాధపడుతున్న స్థానికులకు వైద్యపరీక్షలు చేసి నివారణ మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలమైనందున సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలన్నారు. ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చేసుకోవాలని, వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. కాచి చల్లార్చిన మంచినీటిని తాగాలని సూచించారు. ఆరోగ్య విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అనంతరం వైద్యసిబ్బంది ఇంటింటిని సందర్శించి జ్వర సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటి ఆఫీస్ హెచ్ ఈఓ గొంది వెంకటేశ్వర్లు, హెచ్‌వి జానకి, హెల్త్ అసిస్టెంట్ ఉమేష్, ఎంఎల్‌హెచ్‌పీ హిమబిందు, వెంకటలక్ష్మి, ఏఎన్ఎంలు విజయలలిత, అనసూర్య, పార్వతి, 104 ఉద్యోగి శ్రీకాంత్, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

రాజాపురంలో వైద్య శిబిరం

అన్నపురెడ్డిపల్లి: మండల పరిధిలోని రాజాపురం గ్రామంలో ఎర్రగుంట పీహెచ్‌సీ ఆధ్వర్యంలో సోమవారం వైద్యశిబిరం నిర్వహించారు. రోగులను మండల వైద్యాధికారిణి డాక్టర్ ప్రియాంక పరీక్షించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గ్రామంలో వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి జ్వర పీడితులను గుర్తించి, రక్త నమూనాలు సేకరించారు. గ్రామస్తులకు డాక్టర్ ప్రియాంక సీజనల్ వ్యాధుల పట్ల, దోమకాటు వల్ల వచ్చే మలేరియా, డెంగ్యూ, చికెన్‌గునియా జ్వరాల గురించి అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు.ప్రతి మంగళవారం మహిళల ఆరోగ్యం కోసం పీహెచ్‌సీలో ప్రత్యేక ఆరోగ్య మహిళా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేక ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ ప్రకాశరావు,హెల్త్ అసిస్టెంట్ రాందాస్ , ఆశా కార్యకర్తలు తదితరలు పాల్గొన్నారు.

వైట్ నగరంలో..

దుమ్ముగూడెం: మండలంలోని నర్సాపురం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిదిలోని వైట్ నగరం గ్రామంలో ఇంటింటి సర్వే మరియు హెల్త్ క్యాంపును డాక్టర్ సుభాష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సంధర్భంగా ఇంటింటి సర్వే తోపాటు నీటి నిలవలు తొలగింపు, దోమల పెరుగుదల గురించి అవగాహన కల్పించారు.అనంతరం హెల్త్ క్యాంపులో జ్వర పీడుతులకు మలేరియా, డెంగ్యూ, రక్త పరీక్షలు నిర్వహించి మందుల పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

దోషులను కఠినంగా శిక్షించాలి



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఐద్వా నాయకులు

దమ్మపేట: పశ్చిమబెంగాల్‌లో మహిళా పీజీ ట్రైనీ డాక్టర్ పై లైంగిక దాడి చేసి హత్య చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి ఎం.జ్యోతి డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఐద్వా, సీఐటీయూ ఆధ్వర్యంలో రేపిస్టుల దిష్టిబొమ్మలను దహనం చేసే కార్యక్రమంలో ఆమె పాల్గొని,మాట్లాడారు. దేశంలో మహిళలు, చిన్నపిల్లల పై లైంగిక దాడులకు పాల్పడే వారి పై పాలకులు కఠినంగా వ్యవహరించి, నేరస్తులను శిక్షించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మహిళలు, ఆడపిల్లల భద్రతకు ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రామలక్ష్మి, వెంకటమ్మ, కుమారి, జయ, సుజాత, అనసూయ, సీపీఎం మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు, పిట్టల అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీపై 'కార్పొరేట్' కన్ను

- నామమాత్రపు కౌలుతో సాగుబడి
- గిరిజన సబ్సిడీల వినియోగం
- అటవి భూములనూ కలుపుకునే యత్నం?



చదును చేసిన గిరిజనుల పట్టాభూములు

ములకలపల్లి: గిరిజనుల అమాయకత్వం కార్పొరేట్ కౌలుదారులకు వరంగా మారింది. ఏజెన్సీ చట్టాలకు నీళ్లొదిలి ఇష్టారీతిన వందలాది ఎకరాల్లో సేద్యానికి తెరలేపారు. గిరిజనులకు ప్రభుత్వం అందించే సబ్సిడీలను సైతం వినియోగించుకుంటూ ఆధునిక సౌలభ్యాలను అనుకూలంగా మార్చుకుంటున్నారు. అంతటితో ఆగకుండా పట్టాభూముల సరిహద్దులు దాటి పక్కనే ఉన్న అటవీ ప్రాంతంలోని భూములను కలుపుకునే ప్రయత్నాలకు పాల్పడం స్థానికంగా నెలకొన్న పరిస్థితులను తేటతెల్లం చేస్తున్నాయి.

ములకలపల్లి మండలపరిధిలోని గండిపోలుతోపాటు మండలవ్యాప్తంగా పలు గిరిజన గ్రామాల శివారులోని పలువురు గిరిజనుల పట్టా భూములపై కార్పొరేట్ శక్తులు దృష్టి సారించారు. భూములను అభివృద్ధి (ల్యాండ్ డవలప్‌మెంట్) చేస్తామని చెపుతూ చదును చేసి. బోర్లు వేసి, చుట్టూ ఫెన్సింగ్ నిర్మించి సేద్యం చేసుకునేలా ఒప్పందం చేసుకుంటున్నారు. వీరికి ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీని వాడుకుంటూ బోర్లు వేసేందుకు సమాయత్తం అవుతున్నారు. ఏకంగా ఎనిమిది నుండి పదేళ్లపాటు ఒకే వ్యక్తి కౌలు చేసుకునేలా అంగీకారం కుదుర్చుకుంటున్నారు. నిరుపేద గిరిజనులకు డబ్బు ఆశ చూపిస్తూ, ఒకరి తరువాత మరొకరి తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. ఈ భూముల్లో రైతులు పెంచుకుంటున్న జీడిమామిడి తోటలను సైతం పూర్తిగా తొలగిస్తున్నారు. ఈప్రదేశంలో సుమారు వందల ఎకరాల్లో వ్యవసాయం చేసేందుకు అనువుగా రూపొందిస్తున్నారు.

కూకటివేళ్లతో కూల్చివేస్తూ..

పలువురు రైతులు తమ భూముల సరిహద్దులో పెంచుకుంటున్న టేకు వంటి విలువైన చెట్లను నిర్దాక్షిణ్యంగా నేల కూల్చుతున్నారు. అందరి భూముల కలిసే ఉంచేందుకు సరిహద్దులను చేరిపేందుకు అడ్డుగా భారీ వృక్షాలను కూకటివేళ్ళతో కూల్చుతున్నారు. పట్టాకల్గిన గిరిజన రైతులను మాయమాటలతో ఏజెన్సీ చట్టాలను తూట్లు పొడుస్తూ, విలువైన వృక్షసందను నేలమట్టం చేస్తున్నారు. ఎన్నోఏళ్లనాటి మారుజాతి వృక్షాలను నామరూపాలులేకుండా చేస్తున్నారు. ఈ క్రమంలో విశ్వసనీయ సమాచారం మేరకు అటవీశాఖ అధికారులు దాడులు నిర్వహించారు. జగన్నాథపురం సెక్షన్ ఆఫీసర్ (ఎఫ్ఎస్ఓ) సతీష్ నేతృత్వంలో నేలరాల్చిన ఇరవైకిపైగా టేకు చెట్ల కొలతలు సేకరించారు. చెట్లను కూల్చివేసేందు వినియోగించిన జేసీబీ (చైన్ మిషన్) సైతం ఘటనా ప్రదేశంలో నిలిపిఉండడాన్ని గుర్తించినట్లు ఎఫ్ఎస్ఓ 'సాక్షి'కి తెలిపారు.

'హద్దు'దాటుతూ ..

పట్టా భూముల సరిహద్దులను దాటుతూ పక్కనే ఉన్న అటవీ భూములను సైతం కలుపుకుంటూ సేద్యానికి తెగబడినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఈక్రమంలో సదరు భూముల్లో కరెంట్ సౌకర్యం ఏర్పాటు వేసిన క్రమంలో ఈవిషయం తేటతెల్లమైనట్లు సమాచారం. విద్యుత్ స్థంబాలు వేసే సమయంలో సర్వే చేపట్టిన తరుణంలో, అటవీశాఖకు చెందిన భూమిగా సదరు అధికారులు అభ్యంతరం పెట్టడంతో విద్యుత్ పనులు నిలిపివేశారు. రెవెన్యూ, ఫారెస్ట్ జాయింట్ సర్వే చేపట్టిన తర్వాతే పనులు కొనసాగిస్తామని విద్యుత్‌శాఖ అధికారులు తేటతెల్లం చేసి, వెనుతిరిగారు. ఈక్రమంలో పనులు నిలిచిపోగా, ఆయా భూముల్లో బోర్లు వేసేందుకు సన్నాహాలు చేసినట్లు తెలిసింది. ఐతే పరిస్థితులు అనుకూలించకపోవడంతో బోరు సెట్ సామగ్రిని అక్కడి నుండి బయటికి తరలించినట్లు వాదనలు వినిపిస్తున్నారు. కారుచౌక కౌలుతో గిరిజనుల భూముల్లో పాగా వేసేందుకు సాగుతున్న యత్నాలకు అధికారులు దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.



బోరుసెట్ సామగ్రిని బయటకు తరలిస్తున్న దృశ్యం (ఫైల్)



టేకు మొక్కలను నేలకూల్చిన ప్రదేశాన్ని పరిశీలిస్తున్న అటవీశాఖ అధికారులు, పక్కనే వాహనం (ఫైల్)

సరిహద్దులు తేలాకే పనులు

పట్టాదారులు విద్యుత్‌లైన ఏర్పాటుకు దరఖాస్తు చేసుకోగా, సర్వే చేపట్టాం. ఆ సమయంలో అటవీశాఖ అధికారులు అభ్యంతరం పెట్టారు. దీంతో సర్వే జరిపించుకోవాలని, సరిహద్దులు తేలాకే పనులు చేపడతామని పట్టాదారులకు చెప్పాం.

– లక్ష్మీ నర్సింహారావు, ట్రాన్స్‌కో ఏఈ

విచారణ చేపడతాం..

కార్పొరేట్ సాగు అంశంపై దృష్టి సారిస్తాం. క్షేత్రస్థాయిలో విచారణ చేపడతాం. సదరు ప్రదేశాన్ని సందర్శించి, సమగ్ర వివరాలు సేకరిస్తాం. తుది నివేదిక ఉన్నతాధికారులకు సమర్పిస్తాం. దానినిబట్టి అంతమ కార్యచరణ ఉంటుంది.

– గుడ్ల పుల్లారావు, తహసీల్దార్, ములకలపల్లి

తుది నివేదిక రాగానే..

చెట్ల కూల్చివేత, హద్దుదాటిన సాగు అంశంలో విచారణ మొదలైంది. టేకు చెట్లకు పెలికించిన వాహనం ఘటనా ప్రదేశంలోనే ఉంది. ఈ ఉదంతంపై సమగ్రంగా విచారణ చేపట్టాలని ఆదేశించాం. తుదినివేదిన రాగానే చర్యలు చేపడతాం.

– కరుణాకర్, దమ్మపేట ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్